# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 19-03-2017**

అమెరికాలో భారతీయులపై జరుగుతున్న దాడులపై ఆ దేశ ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోడిని కోరారు. ఈ మేరకు ప్రధానికి ముఖ్యమంత్రి శనివారం లేఖ రాశారు. "ఇటీవల కాలంలో అమెరికాలో జరుగుతున్న దురదృష్టకర సంఘటనలు మీకు తెలుసు. హైదరాబాద్ కు చెందిన కూచిబట్ల శ్రీనివాస్ కాన్సాస్ రాష్ట్రంలో, వరంగల్ జిల్లాకు చెందిన మామిడాల వంశీ చందర్ రెడ్డి కాలిఫోర్నియా రాష్ట్రంలో హత్యకు గురయ్యారు. భారత్ నుంచి అమెరికాకు వెళ్ళిన వారిపై దాడులు జరుగుతున్నాయి. ఈ సంఘటనలు అమెరికాలో పనిచేస్తున్న వారి బంధువులు, సన్నిహితులను ఆందోళనకు గురిచేస్తున్నాయి వారి విశ్వాసం సడులుతోంది. ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో, భారతదేశ అభివృద్ధిలో ఎంతటి పాత్ర పోషిస్తున్నారో కూడా మనకు తెలుసు. ఈ పరిస్థితుల్లో ప్రవాస భారతీయుల పరిస్థితిపై అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. అమెరికా ప్రభుత్వంతో మాట్లాడి పరిస్థితులను చక్కదిద్దగలరని కోరుతున్నాను" అని ముఖ్యమంత్రి లేఖలో పేర్కొన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**